జైశ్రీమన్నారాయణ!



శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి మంగళాశాసనములతో...!

అధ్యయనోత్సవ ప్రయుక్త

(18-12-2017 సోమవారం నుండి 8-1-2018 సోమవారం వరకు)

ధనుర్మాసోత్సవములు

(16-12-2017 శనివారం నుండి 14-1-2018 ఆదివారం వరకు)



ప్రపన్న జనులందరూ అవశ్యమాచరించ వలసిన వ్రతము 'ధనుర్మాస వ్రతము'. మన స్వరూపం ఏమిటి? మనం పొందవలసినది ఏమిటి? పొంద తగిన ఉపాయము ఏమిటి? పొందితే కలిగే ఫలమేమిటి? దానిని పొందకుండా మనల్ని అడ్డేది ఏమిటి? ఈ 5 ప్రశ్నలను జ్ఞానం కలిగిన ప్రతి వ్యక్తి ఆలోచించవలసినది. వీటికి సమాధాన రూపమైన జీవన గతిని మనిషి అలవరచుకోగలిగితే ఆ వ్యక్తి పొందే ఫలం మహోత్కృష్టం. శాస్త్రాలలో వీటి సమాధానాలు ఎంతో నిగూఢంగా, కలినంగా ఉంటాయి. అమ్మ దయామయి కనుక తానే ఈ లోకంలో మనకు దగ్గరగా అవతరించి తెలియవలసిన వాటిని సులభంగా, పాటలతో మధురంగా వ్రతమను పేర ఆచరణ యోగ్యంగా 'ధనుర్మాస వ్రతం'గా ఆచరించి చూపి, తాను ఏ ఫలాన్ని పొందిందో, ఆచరించిన మనకు కూడా ఆ ఫలం అందేలా అనుగ్రహించింది. బంధువులారా! రండి ! మన దివ్యసాకేతంలో ఆచార్యుల సమక్షంలో అందరం కలసి ఈ వ్రతాన్ని ఆచరిద్దాం! పై ప్రశ్నల సమాధానాలను శ్రీస్వామివారి ద్వారా తెలుసు కొంటూ జీవితాన్ని ధన్యం చేసుకొందాం...

ధనుర్మాస ఉత్సవాలతో పాటుగా ఆళ్వార్ల భావ ప్రవాహామృత రూపమైన 'దివ్యప్రబంధ' పాశుర అనుసంధానంతో 22 రోజులు అధ్యయనోత్సవాలను, అమ్మను కళ్యాణ వధువుగా అలంకరించుకొనే 'నీరాట్ట' ఉత్సవాలను 5 రోజులు. మరియు, సంక్రాంతి అంటే కొత్త ధాన్యం అందే రోజులు కనుక కొత్త ధాన్యాన్ని ముందుగా భగవంతునికి సమర్పించడం అనేది విధి. ఆగ్రయణేష్టిగా కీర్తించే ఈ ధాన్య సంగ్రహణ కార్యక్రమాలను మన దివ్యసాకేతంలో వైభవంగా అందరం కలిసి జరుపుకుందాం!

రండి! దివ్యసాకేత ధామం ఉజ్జీవించడానికై మనకు స్వాగతం పలుకుతోంది!

అన్వయిద్దాం...! ఆనందాన్ని పొందుదాం...!

జైశ్రీమన్నారాయణ!



కార్యక్రమ వివరములు

16-12-2017	శనివారం	:- ఉ॥ 11.15గం॥లకు.	ధనుస్సంక్రమణం. ధనుర్మాసం ప్రారంభము.
17-12-2017	ఆదివారం	:- ఉ॥ 10గం॥లకు.	తొండరడిప్పొడి ఆళ్వార్ తిరునక్షత్రం.
18-12-2017	సోమవారం	:- సా॥ 6గం॥లకు.	అధ్యయనోత్సవాలకు పూర్వాంగంగా తోళక్కం.
19-12-2017	మంగళవారం	:- ఉ॥ 9.30గం॥లకు.	అధ్యయనోత్సవాలు ప్రారంభం. (పగల్ పత్తు)
29-12-2017	శుక్రవారం	:- ఉ॥5.30గం॥ల నుండి.	ముక్కోటి ఏకాదశి. ఉత్తర ద్వార దర్శనం.
		సా॥ 7గం॥ల నుండి.	రాపత్తు ఉత్సవాలు ప్రారంభం.
30-12-2017	శనివారం	:- ఉ॥ 10గం॥లకు.	శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి పరమ పదోత్సవం.
07-1-2018	ఆదివారం	:- సా॥ 6గం॥ల నుండి.	నమ్మాళ్వార్ల మోక్షోత్సవం.
08-1-2018	సోమవారం	:- ఉ॥ 10గం॥లకు.	ఇయల్‌శాత్తు. అధ్యయనోత్సవాలు సమాప్తి.
10-1-2018	బుధవారం	:- ఉ॥ 10గం॥లకు.	గోదా అమ్మవారి నీరాట్టోత్సవాలు ప్రారంభం.
11-1-2018	గురువారం	:- ఉ॥ 10గం॥లకు.	కూడారై మహోత్సవం.
13-1-2018	శనివారం	:- ఉ॥ 10గం॥లకు.	శ్రీగోదా రంగనాథుల ఎదుర్కోలు ఉత్సవం. కొట్నాలు దంచుట.
14-1-2018	ఆదివారం	:- ఉ॥ 10గం॥లకు.	భోగి పండుగ. శ్రీగోదా రంగనాథుల కళ్యాణ మహోత్సవం.
15-1-2018	సోమవారం	:- ఉ॥ 10గం॥లకు.	సంక్రాంతి పండుగ. ఆగ్రయణేష్టి.(మన శక్తి కొలది కొత్తధాన్యాలు స్వామికి సమర్పించుట)
16-1-2018	మంగళవారం	:- ఉ॥ 10గం॥లకు.	కనుమ పండుగ. ఉత్సవ పరిసమాప్తి.

భక్తులందరం దివ్యసాకేత క్షేత్రంలో జరిగే ఉత్సవాలలో పాల్గొని భగవంతుని అనుగ్రహానికి పాత్రులమవుదాం.

దివ్యసాకేతం, శ్రీరామనగరం,ముచ్చింతల్,

శంషాబాద్.ఫోన్:- 9553549971/72

Email:- jiva@chinnajeeyar.org

visit us:- www.chinnajeeyar.org

